## అధ్యాయము 32

# భ్రష్టత్వము: బంగారు దూడ

ప్రత్యక్షగుడారము నిర్మాణమును గురించి దేవుడు మోషేకు ఇచ్చిన సూచనల నివేదిక వెంటనే నిర్గమకాండము 32-34 అధ్యాయములు ఉంచబడ్డాయి. ఈ వాక్యభాగములో ప్రజల యొక్క భ్రష్టత్వము మరియు వారి పునరుద్ధరణలను గూర్చి చదువుతాము, 19వ అధ్యాయములో ఇవ్వబడి 24వ అధ్యాయములో ధ్రువీకరించబడిన నిబంధనను 32వ అధ్యాయంలో ఉల్లంఘించబడింది మరియు 34వ అధ్యాయములో పునరుద్ధరీకరించబడింది. ఇశ్రాయేలీయులు విశ్వాసఘాతకులుగా మారి నిబంధనను ఉల్లంఘించినప్పటికీ, వారి పట్ల దేవుడు కృపాసంపన్నుడుగా మరియు కరుణగలవాడిగానే ఉన్నాడని ఈ భాగము ఉద్ఘాటిస్తుంది.

పర్వతము నుండి క్రిందికి రావడానికి మోషే "తడవు" చేసియుండగా, ప్రజలు ఆరాధించుటకుగాను వారికొరకు ఒక బంగారు దూడను చేయడానికి అహరోను ఒప్పుకున్నాడు (32:1-6). ఇశ్రాయేలీయులు చేస్తున్న పాపమును గూర్చి దేవుడు మోషేకు చెప్పి వారిని నాశనం చేస్తానని అన్నాడు (32:7-10). అయితే ఇశ్రాయేలీయుల కొరకు మోషే విజ్ఞాపన చేసినప్పుడు, దేవుడు వెనుదిరిగాడు (32:11-14).

మోషే ఆ కొండ దిగి క్రిందికి వచ్చి తనంతట తానే ప్రజలు చేసే విగ్రహారాధనను చూచినప్పుడు, ఆయన ధర్మశాస్త్రపు పలకలను పగులగొట్టాడు (32:15-19). ఆ తరువాత ఆ బంగారు దూడను తుత్తినీయలుగా చేసి, నీళ్లతో కలిపి, ఆ నీటిని ప్రజలు త్రాగునట్లు చేసాడు (32:20). ఆ విగ్రహము చేయబడిన విధానమును గూర్చి అహరోను నుండి మోషే తెలుసుకున్న తరువాత (32:21-24), వేలకొలదిగా ఉన్న ఇశ్రాయేలీయుల తిరుగుబాటుదారులను అంతమొందించాలని మోషే లేవీయులకు చెప్పాడు (32:25-29). ప్రజల పాపమును మోస్తానని మోషే చెప్పినను (32:30-32), అపరాధులు తమ పాపములకు వెల చెల్లించునట్లు దేవుడు చేసాడు (32:33). వారి పాపము వలన దేవుడు తెగులును ఇశ్రాయేలుపై రప్పించాడు (32:34, 35).

### ఇశ్రాయేలు యొక్క పాపము: దూడ విగ్రహమును ఆరాధించడం

### (32:1-6)

**1మోషే కొండదిగకుండ తడవుచేయుట ప్రజలు చూచినప్పుడు ఆ ప్రజలు అహరోనునొద్దకు వచ్చి - లెమ్ము, మా ముందర నడుచుటకు ఒక దేవతను మాకొరకు**

**చేయుము. ఐగుప్తులోనుండి మమ్మును రప్పించిన ఆ మోషే అనువాడు ఏమాయెనో మాకు తెలియదని అతనితో చెప్పిరి. [2]అందుకు అహరోను - మీ భార్యలకు మీ కుమారులకు మీ కుమార్తెలకు చెవులనున్న బంగారు పోగులను తీసి నాయొద్దకు తెండని వారితో చెప్పగా [3]ప్రజలందరు తమ చెవులనున్న బంగారు పోగులను తీసి అహరోను నొద్దకు తెచ్చిరి. [4]అతడు వారియొద్ద వాటిని తీసికొని పోగరతో రూపమును ఏర్పరచి దానిని పోత పోసిన దూడగా చేసెను. అప్పుడు వారు - ఓ ఇశ్రాయేలూ, ఐగుప్తుదేశములోనుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదే అనిరి. [5]అహరోను అది చూచి దాని యెదుట ఒక బలిపీఠము కట్టించెను. మరియు అహరోను - రేపు యెహోవాకు పండుగ జరుగునని చాటింపగా [6]మరునాడు వారు ఉదయమున లేచి దహన బలులను సమాధానబలుల నర్పించిరి. అప్పుడు జనులు తినుటకును త్రాగుటకును కూర్చుండి ఆడుటకు లేచిరి.**

**వచనము 1. మోషే కొండమీద** నలుబది దినముల ఉండుట ఇశ్రాయేలీయులు భ్రష్టత్వమునకు పడునట్లు చేసింది (24:18). నలుబది దినముల కాలమును "సుదీర్ఘ కాలమును సూచించే సంఖ్యగా"[1] సాదృశకముగా చూడాలని కొంతమంది పండితులు నమ్ముతున్నప్పటికి, ద్వితీయోపదేశకాండము 9:11 ఇదే కాలమును "నలుబది రాత్రింబవళ్లు" అని మాట్లాడుతుంది.

ఇశ్రాయేలు చేసిన పాపము క్షమించలేనిది కాగా, ఇది ఎందుకో అర్థం చేసుకోవచ్చు. ప్రజల ఆలోచన ప్రకారం చూస్తే, వారు ఐగుప్తుదేశమునుండి తప్పించుకొని రావడం, ఎర్ర సముద్రమును దాటి రావడం, మరియు అరణ్యములో ప్రయాణము చేయడానికి వారికి సామర్థ్యం ఉండడం, వీటన్నింటిని వారు మోషే అనబడే వ్యక్తికి ఆరోపించారు. నిస్సందేహంగా, తమకున్న ఆశీర్వాదాలకు తమ దేవుడైన యెహోవాను కూడా కారకుణ్ణి చేసారు. కానీ, మోషే అదృశ్యమైతే, యెహోవా వారికి ఎలా లాభం చేయగలడు? వారు ఆలోచించింది ఏమంటే, వారి యొక్క ఆశీర్వాదము కేవలం మోషే నుండి మాత్రమే వచ్చింది.

మోషే వెళ్లిపోయాడు గనుక, వారికి కావాల్సిందల్లా అరణ్య యాత్రలో వారిని నడిపించడానికి మరొక **దేవత** (אֱלֹהִים, *'elohim*) అని వారు ఆలోచన చేసారు. ఈ బహువచన పదము కొన్నిసార్లు ఇశ్రాయేలు "దేవుడు"కు, మరొక "దేవుడు"కు, లేదా బహుళ "దేవుళ్లు" అనే మాటలలో ప్రయోగించబడింది. NASB అనువాదము, మిగతా అనువాదములతో పాటు, ఈ సందర్భంలో యేక "దేవుడు" అని అనువదించగా (NAB; NJB), వేరే అనువాదములు ఇక్కడ "దేవుళ్లు" అని అనువదించాయి (KJV; NKJV; NRSV; ESV; REB; NIV). *'elohim* అనే పదము వెంటనే బహువచన క్రియారూపము ఉన్న విషయాన్ని బట్టి చూస్తే వారు యెహోవాను కాకుండా వేరొక దేవుణ్ణి వెదకుచున్నారని సూచిస్తుంది; *'elohim* అనే పదము దేవుని సూచించినప్పుడు దాని వెంటనే సాధారణంగా యేకవచన క్రియారూపము వస్తుంది.[2.] తమ సొంత చేతులతో ఒక దేవుణ్ణి చేసుకుంటే వారికి సహాయపడుటకు సమర్థుడు కాడు అనే విషయాన్ని వారు గుర్తించియుండవలసినది. కానీ, ప్రాచీన పశ్చిమ ఆసియాలోని అనేక జనముల వలెనె, వారి ఆలోచనలో ఉన్న లోపాలను చూచుటలో విఫలమయ్యారు.

**వచనములు 2, 3**. ఈ భ్రష్టత్వములో **అహరోను** యొక్క పాత్ర చాలా కలవరమైనదిగానే ఉంది. దేవునికి తమ విధేయతను ప్రతిజ్ఞ చేసిన వెంటనే ఇశ్రాయేలీయులు దేవుని ఎలా మరచిపోగలరు (19:8; 24:3, 7)? ఇంతకంటే ఇంకా అర్థంకాని విషయం ఏమంటే మోషే సహోదరుడు కూడా ప్రజల విగ్రహారాధన విన్నపములో పాలుపొందడం. అహరోను యొక్క ప్రవర్తనను ఎలా అర్థంచేసుకోవాలి?

1. ప్రజలకున్న ఆలోచనకు విభిన్నమైన ఆలోచన అహరోను కలిగియున్నాడా? ఆయన వారికి "దేవుడు" లేదా "దేవుళ్లు" (*'elohim*) చేయాలని అనుకున్నారు, అంటే మోషే ప్రాతినిధ్యం వహించిన ఆ దేవుడు కాక వేరే దేవుడు లేదా దేవుళ్లు చేయాలని అనుకున్నారు. కానీ, అహరోను దూడను చేసిన యెహోవాకు పండుగను ప్రకటించాడా (32:5)? దూడను చేయుట ద్వారా ఏకైక సత్య దేవునిలో ఉన్న తన విశ్వాసాన్ని అహరోను త్యజించి ఉండడు.

2. అహరోను ఉండవలసినంత కంటే మరీ బలహీనంగా ఉన్నాడా? చెడుతనము చేయుటలో ఆరితేరిన ప్రజలచే చుట్టబడినవాడై, ఈ పరిస్థితుల నడుమ ఎలాగోలా కాలాన్ని గడిపి భవిష్యత్తులో మంచిగా చేసి ఉండవచ్చు.

తమ **భార్యలు, కుమారులు** మరియు **కుమార్తెల చెవులకు** ఉన్న **బంగారు పోగులను** తన యొద్దకు తెమ్మని అహరోను వారితో చెప్పాడు - వారు చాలా ఆసక్తిగా ఈ మాట ఆలకించారు. సేమిటిక్ ప్రజలలో ఇరుల లింగాలవారు చెవి పోగులను ధరించడం అసాధారణమైనది కాదు (న్యాయాధి. 8:24-26). అలంకరణ నిమిత్తము ధరించబడడమే గాక, వీటికి కొన్ని సార్లు మతసంబంధమైన కారణాలు కూడా ఉండేవి. "రోగములను కలిగించుటకు కారణమగు అపవిత్రాత్మలు చెవుల ద్వారముల గుండా శరీరములోనికి చొరబడకుండా రక్షణ కవచముగా ఒక ఇంద్రజాల తాయుత్తుగా"[3] ప్రాచీన ప్రజలు చెవిపోగులను ప్రారంభంలో ధరించేవారని R. K. Harrison విశ్వసించాడు. యాకోబు తన యింటివారికి ఉన్న విగ్రహములను మరియు చెవిపోగులను తీయించిన విధానములో (ఆది. 35:2, 4) చెవిపోగులకును మరియు అన్యదేవతారాధనకు ఉన్న సంబంధము ఉదహరించబడుతుంది.

దూడను చేయుటకు ఇశ్రాయేలీయులు ఇచ్చిన చెవిపోగులలో కొన్ని, ప్రజలు ఐగుప్తు దేశమును విడచే ముందు వారికిచ్చిన బహుమతులలో వచ్చినవి అయి ఉండవచ్చు (11:2; 12:35, 36). తిరుగుబాటు తరువాత, ప్రలాపము మరియు పశ్చాత్తాపమునకు సూచనగా ప్రజలు తన ఆభరణములను తీసివేసారు (33:5, 6). తరువాత, వారి చెవి పోగులను మరియు ఇతర ఆభరణములను ప్రత్యక్షగుడారము నిర్మాణము, దాని ఉపకరణముల నిర్మాణము, మరియు యాజకుల వస్త్రముల కొరకు ధారాళంగా ఇచ్చారు (35:21, 22).

**వచనము 4.** ఈ సందర్భములో, అహరోను ఇశ్రాయేలీయుల యొక్క చెవి పోగులను తీసికొని దానితో **పోత పోసి దూడగా** చేసెను. ఈ ప్రతిమను చెక్కతో చేసి బంగారముతో పూతపూసారు అని కొంతమంది వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు.[4] ఈ ప్రతిమను తరువాత అగ్నితో దాహించారు అనే విషయం ఈ వ్యూహానికి బలం చేకూరుస్తుంది (32:20). కానీ, రెండు సార్లు ఈ ప్రతిము గూర్చి "పోత పోయబడినదిగా"

(מַסֵּכָה, *massekah*) చెప్పడం (32:4, 8) వలన ఇది బంగారు లోహముతోనే చేయబడి తరువాత **పోగరతో** చెక్కబడినదని తెలుస్తుంది. ఈ విగ్రహము నిర్మాణములో వినియోగించుటకు అక్కడున్న వేలకొలది ప్రజల చెవులలో తగినంత బంగారము ఉన్నదని James Burton Coffman సూచించాడు.[5]

R. Alan Cole ప్రకారం, עֵגֶל (*'egel*) అను హెబ్రీ పదమునకు "దూడ" అనేది సరైన అనువాదము కాదు; కాని, "తన మొదటి బలములో ఉన్న కోడెదూడ ఇక్కడ సూచించబడింది."[6] ఒక దూడను పోలియున్న ప్రతిమను దేవునికి ప్రతిగా రూపించాలనే ఆలోచన అహరోనుగాని ఇశ్రాయేలీయులుగాని ఎక్కడ నుండి పొందుకొని ఉంటారు? వారి ప్రజలు 430 సంవత్సరములుగా ఐగుప్తు దేశములో వాసము చేసారు గనుక, ఆపిస్ అనబడే పవిత్రమైన దూడను ఆరాధించిన ఐగుప్తీయులచే వీరు నిస్సందేహముగా ప్రభావితము చేయబడి ఉంటారు.[7] ఏమైనను, Nahum M. Sarna ఈ విధంగా అన్నాడు,

> దూడ రూపములో దైవాన్ని రూపించడం అనేది ప్రాచీన పశ్చిమ ఆసియాలో ప్రసిద్ధి చెందిన ఆలోచనే. ఈ జంతువు ప్రభువుతనానికి, బలానికి, కీలక శక్తికి, ఫలదీకరణకు సూచనగా ఉండి, తరువాత దైవముగా ఎంచబడి ఆరాధనకు వస్తువుగా చేయబడి ఉంటుంది, లేదా, ఇటువంటి సార్వభౌమ లక్షణాలు ఉన్నందువలన దైవమునకు ప్రాతినిధ్యం వహించేదిగా చేయబడి ఉంటుంది.[8]

ప్రజల చెవుల పోగుల నుండి ప్రోగుచేసిన బంగారము ద్వారా అహరోనుచే ఈ విగ్రహము పోత పోయబడినను, ఈ విగ్రహమును నిర్మించినందుకుగాను దేవుడు ప్రజలందరినీ బాధ్యులను చేసాడు (32:8).

అహరోను ప్రతిమను చేసిన తరువాత, **ఓ ఇశ్రాయేలూ, ఐగుప్తుదేశములోనుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదే అనిరి.** 1వ వచనములో వలె, NASB అనువాదము ఇక్కడి *'elohim* అను పదాన్ని "దేవుడు" అని అనువదిస్తుండగా, వేరే అనువాదములు "దేవుళ్లు" అని బహువచనములో అనువదిస్తున్నాయి. "వారు" అనే పదము అహరోనుతో మాట్లాడిన (32:3) మరియు ఆ ప్రతిమను చేయుటకు బంగారు పోగులను సమకూర్చిన (32:1) ప్రజలను, లేదా వారి నాయకులను సూచిస్తుంది. అలా అయితే, ఈ విగ్రహము మోషే ప్రతినిధిగా ఉన్న ఆ దేవునికి కాకుండా వేరే దేవునికి ప్రాతినిధ్యం వహిస్తుందని ప్రజలు ప్రకటిస్తున్నారు. ఒకవేళ "వారు" అనే పదము ఒకవైపు అహరోను మరియు అతని కుమారులను సూచించినట్లయితే, అప్పుడు (దూడను ఆరాధించుటలో ప్రజలు ఏమి ఆలోచించారో అనేదానితో సంబంధం లేకుండా) "ఐగుప్తు దేశములో నుండి మిమ్ము ను రప్పించిన దేవుడైన యెహోవా ఈయనే" అని వారు చెప్తున్నట్లు. తరువాతి దినమున అహరోను "యెహోవాకు పండుగ" చాటించిన (32:5) విధానం చూస్తే ఈ ఆలోచన నిజమే అనిపిస్తుంది.

ప్రజలు వేరే దేవుని కొరకు అడుగుట లేదుగాని ఇశ్రాయేలు దేవునికి రూపాన్ని ఇవ్వమని అడుగుతున్నారని Sarna అభిప్రాయపడ్డాడు. "'దేవత'ను వారు అడిగిన విధానం చూస్తే, దైవిక ప్రసన్నత వారితో ఉన్నదనుటకు ఋజువుగా ఒక సరైన వస్తువును మాత్రమే అడుగుతున్నారు అని ఖచ్చితముగా తెలుస్తుంది" అని ఆయన

అన్నాడు.[9] ప్రజల అవసరతలు తీర్చడానికి అహరోను ప్రయత్నం చేస్తున్నాడు. మోషే వెళ్లిపోయాడు గనుక, దేవుడైన యెహోవాకు ప్రతిరూపముగా ఉండుటకు వారికి వ్యక్తి గాని వస్తువు గాని ఏమీ లేదు; కాబట్టి, ఆయన యెహోవాకు ప్రతిరూపాన్ని చేసాడు. వేరే దేవతను ఆరాధించుట ద్వారా మొదటి ఆజ్ఞను ఉల్లంఘించాలని వారు అనుకోలేదు.

ఏది ఏమైనప్పటికీ, ఆత్మీయమైన దేవునికి భౌతికమైన రూపాన్ని చేసి తరువాత దానిని ఆరాధించుట ద్వారా (32:8) వారు రెండవ ఆజ్ఞను ఉల్లంఘించారు. దేవుని ఒక భౌతికమైన రూపముతో గాని లేదా వస్తువుతో గాని చూపించాలని ప్రయత్నిస్తే వచ్చే ప్రమాదాన్ని ఈ వాక్యభాగము ఉదాహరిస్తుంది. దేవుడు మరింత అర్థవంతముగా ఆరాధింపబడులాగున ఈ ప్రతిమ ఆరాధికుల యొక్క దృష్టిని దేవునిపైపు త్రిప్పుటకు చేయబడియుండగా, అట్టి ఒక ప్రతిమను చేయుటవలన వచ్చే స్పష్టమైన ఫలితము ఏమంటే ఆ ప్రతిమయే మెట్టుకు మరియు ప్రత్యక్షంగా ఆరాధనా వస్తువుగా మారి, దానంతట అదే ఒక దేవతగా మారిపోయింది. ఈ విధంగా రెండవ ఆజ్ఞను ఉల్లంఘించడం అనేది మొదటి ఆజ్ఞను ఉల్లంఘించునట్లు దారితీస్తుంది.

తరువాత, ప్రజలు తమ కొరకు తామే "బంగారు దేవత"ను చేసికొనిరి అని అహరోను దేవుని యెదుట ఒప్పుకున్నాడు (32:31). "వారు ఒక పోతదూడను చేసికొని ఐగుప్తులో నుండి మమ్మును రప్పించిన దేవుడు ఇదే" అని చెప్పారు అని నెహెమ్యా వ్రాసాడు (నెహెమ్యా 9:18). "హోరేబులో వారు దూడను చేయించుకొనిరి, పోతపోసిన విగ్రహమునకు నమస్కారము చేసిరి. తమ మహిమాస్పదమును గడ్డిమేయు ఎద్దు రూపమునకు మార్చిరి" అని కీర్తనలు 106:19, 20 వచనములు తెలుపుతున్నాయి. క్రొత్తనిబంధనలో, స్తెఫను ఈ సన్నివేశాన్ని గూర్చి మాట్లాడుతూ, "ఆ దినములలో వారొక దూడను చేసి ఆ విగ్రహమునకు బలి నర్పించి, తమ చేతులతో నిర్మించిన వాటియందు ఉల్లసించిరి" అని అన్నాడు (అపొ. 7:41). వారు విగ్రహారాధన అనే పాపములో అపరాధులుగా ఉన్నారు అని పౌలు అన్నాడు (1 కొరింథీ. 10:7).

**వచనము 5.** "దేవత ఇదే" అని చేసిన ప్రకటనలో అహరోను భాగము కాదని **అహరోను అది చూచి** అనే మాటలు సూచిస్తున్నాయి (32:4). కానీ, ఐగుప్తునుండి వారిని విడిపించిన దేవునికి ప్రతిమను ముడిపెట్టినట్లు చూసినప్పుడు, **యెహోవాకు పండుగను చాటించుట** ద్వారా పరిస్థితిని చక్కగా ఉపయోగించుకోవాలని అహరోను నిర్ణయించుకొని ఉంటాడు. ఆ ప్రతిమ యెహోవాకు ప్రతిగా ఉండాలను అహరోను అనుకున్నాడు - బహుశా సాదృశ్యకముగా అది ఒక సింహాసనము లేదా ఒక పీఠముగా మారితే అక్కడ నుండి ఆయన పరిపాలించాలని కూడా ఆశించి ఉంటాడు. "ఈ దూడ దేవతకు ప్రతిరూపముగా ఉన్నదనుటకు బదులు, అదృశ్యుడైన దేవుడు నిలిచుండే దృశ్యమైన పీఠముగా ఉన్నదని కొందరు అనుకొంటున్నారు" అని W. H. Gispen అన్నాడు.[10]

**వచనము 6.** కాబట్టి, **మరునాడు** ప్రజలు యెహోవాకు పండుగను పాటించారు. ఆ దినము మతసంబంధమైన ఆచారములతో ప్రారంభమైంది. వారు **దహన బలులను** మరియు **సమాధానబలులను** అర్పించిరి. ఈ విధమైన బలులు మోషేకు ధర్మశాస్త్రము ఇవ్వడానికి మునుపే ఉన్నవి (10:25; 18:12). కయీను మరియు హేబెలు కాలము

నుండే దేవునికి బలులు అర్పించబడినవి (ఆది. 4:3-5). ఈ మధ్యంతర సంవత్సరములలో, కొన్ని బలులు "దహన బలులు"గా పిలువబడ్డాయి ఎందుకంటే ఆ బలి అంతా పూర్తిగా బలిపీఠముపై దహించబడేది. ఇతర బలులను "సమాధాన బలులు"గా పిలిచారు; ఇవి సగము బలిపీఠముపైన అర్పింపబడి మిగతా సగభాగము ఆ బలినర్పించిన వారిచే తినబడేవి.

తరువాత, **జనులు తినుటకును త్రాగుటకును కూర్చుండి ఆడుటకు లేచిరి** అని వాక్యము చెప్తుంది. తినడం మరియు త్రాగడం జరిగినది అనే విషయం మనకు ఆశ్చర్యాన్ని కలిగించకూడదు ఎందుకంటే ఇశ్రాయేలీయులు "సమాధాన బలులు" అర్పించారు. అయినా, ఇట్టి బలులను అర్పించిన తరువాత యిత్రో కూడా ఇశ్రాయేలు పెద్దలతో మునుపు తినిత్రాగాడు (18:12). కానీ, వారు "ఆడుటకు లేచిరి" అనే విషయం "అన్యజనుల ఫలదీకరణ పండుగలలో సాధారణ లక్షణమైన" "ముతక మరియు విపరీత త్రాగుడు"లో పాలుపొందియుంటారని సూచిస్తుంది.[11] "ఆడుటకు" (צָחַק, *tsachaq*) అనే పదము "నవ్వుట," "పరిహాసము," "సరసమాడు," లేదా "ఎగతాళి చేయు" అనే అర్థాలను కూడా ఇస్తుంది. ఇంకా, ఇది లైంగిక కార్యాన్ని కూడా సూచించే పదముగా ఉంది (ఆది. 26:8; 39:14, 17). మతసంబంధమైన కార్యక్రమము సుస్పష్టంగా పాటలు మరియు ఆటలతో కూడిన ఒక లైంగిక నాట్యంగా మారింది (32:17-19). క్రొత్తనిబంధనలో, అన్యజనుల విగ్రహారాధనలో మరియు వ్యభిచారములో పాలుపొందవద్దని కొరింథులోని క్రైస్తవులను పౌలు హెచ్చరించినప్పుడు ఇదే సన్నివేశాన్ని ఉదాహరణగా చూపాడు (1 కొరింథీ. 10:7).

## దేవుని స్పందన: ఇశ్రాయేలును నాశనం చేస్తానని బెదిరించడం

## (32:7-10)

**[7]కాగా యెహోవా మోషేతో ఇట్లనెను - నీవు దిగి వెళ్లుము; ఐగుప్తుదేశమునుండి నీవు రప్పించిన నీ ప్రజలు చెడిపోయిరి. [8]నేను వారికి నియమించిన త్రోవనుండి త్వరగా తొలగిపోయి తమకొరకు పోతపోసిన దూడను చేసికొని దానికి సాగిలపడి బలినర్పించి - ఓయి ఇశ్రాయేలూ, ఐగుప్తుదేశమునుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదే అని చెప్పుకొనిరనెను. [9]మరియు యెహోవా ఇట్లనెను - నేను ఈ ప్రజలను చూచియున్నాను; ఇదిగో వారు లోబడనొల్లని ప్రజలు. [10]కావున నీవు ఊరకుండుము; నా కోపము వారిమీద నుండును, నేను వారిని కాల్చివేసి నిన్ను గొప్ప జనముగా చేసెదనని మోషేతో చెప్పగా.**

**వచనము 7.** మోషే మరియు అతని దేవుడు వారిని మర్చిపోయారని ఇశ్రాయేలీయులు అనుకున్నారు. దైవికమైన ప్రతినిధి లేకుండా, వారు తమ సొంత దేవుణ్ణి చేసుకున్నారు. కానీ, అటు దేవుడుగానీ లేదా మోషేగానీ వారిని విడిచిపోలేదు. బదులుగా, ప్రజలే మోషేను మరియు దేవుని మరచిపోయారు. కొండమీద, **నీవు దిగి వెళ్లి** పరిస్థితిని అదుపులోకి తెచ్చుకో అని **యెహోవా మోషేతో** చెప్పాడు. ఈ ప్రజలను దేవుడు తన ప్రజలుగా చెప్పకుండా మోషే **ప్రజలు** లేదా "ఈ ప్రజలు" (32:9) అని

చెప్పుటలోనే ఇశ్రాయేలుపై దేవునికున్న కోపము స్పష్టమౌతుంది. వారు దేవునితో చేసిన నిబంధనను ఉల్లంఘించారు గనుక, వాస్తవంగా వారు తన ప్రజలుగా పిలువబడలేరు.[12] "పరిశుద్ధ జనముగా" ఉండుటకు పిలువబడిన (19:6) ఇశ్రాయేలీయులు **చెడిపోయిరి** అని దేవుడు ఇంకా అన్నాడు.

**వచనము 8.** దేవుని త్రోవ నుండి ప్రజలు **త్వరగా తొలగిపోయారు** అని దేవుడు ప్రజలపై నేరము మోపాడు. వారు **పోతపోసిన దూడను** చేసికొని దానికి **సాగిలపడి**, **ఐగుప్తుదేశము** నుండి వారిని విడిపించిన దేవుడు అదే అన్నట్లుగా దానికి **బలుల** నర్పించిరి.

ప్రజల యొక్క అసహనాన్ని కొంతవరకు అర్థం చెసుకొనవచ్చు గాని, దేవుని క్రోధము ఎంతటి ఎక్కువగా ఉంటుంది! తన సొంత కృపతోను మరియు శక్తితో ఐగుప్తుదేశమునుండి దేవుడు విడిపించిన ఆ ప్రజలు వీరే. ఐగుప్తులోను మరియు అరణ్యయాత్రలోను దేవుడు చేసిన ఆశ్చర్యములను వీరు చూసారు. తన మహోత్తరమైన ప్రసన్నతను వీరు అనుభవించారు కూడా. యెహోవా వారికి ఆజ్ఞాపించునన్నిటిని చేస్తాము అని ప్రతిజ్ఞ కూడా చేసారు (19:8). దేవుని ఆజ్ఞలను వారు వినిన తరువాత కూడా, అంటే మొదటి మరియు రెండవ ఆజ్ఞలను వినిన తరువాత కూడా (20:3-6), దేవుడు కోరుతున్న వాటినన్నిటిని తప్పక చేస్తాము అని వారు మరలా ఒప్పుకున్నారు (24:3, 7). మోషే ఆ కొండను ఎక్కి కేవలము నలుబది దినములు మాత్రమే గడిచాయి, ఈలోపే ప్రజలు బంగారు దూడకు సాగిలపడుటకు తిరిగారు. దేవుడు వారిని నాశనం చేయాలనుకోవడంలో ఆశ్చర్యం ఏమీ లేదు!

**వచనము 9.** ఈ ప్రజలు **లోబడనొల్లని ప్రజలు** అని దేవుడు ఇశ్రాయేలును గురించి చెప్పాడు. קְשֵׁה־עֹרֶף (*qᵉsheh ʻorep*) అనే మాటను అనువదించడానికి "లోబడనొల్లని" లేదా "కఠినమైన" (NEB; TEV) పదాలను వాడారు; ఈ జాతీయాన్ని (మొద్దుబారిన మెడగలవారు) "లోబడనొల్లని" (KJV; NKJV; ASV; RSV; NRSV; NIV) అని అక్షరార్థ అనువాదము చేసారు. మొండిపైన వ్యవసాయ జంతువులు తమ మెడలను మొద్దుబారేట్లు చేసికొని, కాడిని మోయడానికి నిరాకరిస్తుంటాయి గనుక ఈ జాతీయం అలా పుట్టి ఉంటుంది. James K. Hoffmeier ఈ విధంగా వివరించాడు,

> ఇశ్రాయేలీయులకు, నిబంధన కట్టడలకు విధేయులైయుండడం అంటే కాడిని మోయడమే, అదే సమయములో అవిధేయులు కావడం అంటే కాడిని విరుగగొట్టడమే (యిర్మీ. 2:20; 5:5); కాబట్టి, దేవుని కాడిని మోయడం అనేది ఆదర్శమే, కాని కాడిని విరుగగొట్టడం అంటే భ్రష్టత్వమే మరియు మెడను వంగకుండా చేసుకోవడం కాడిని ధరించడానికి నిరాకరించడమే.[13]

పాతనిబంధన "లోబడనొల్లని [మెడ వంచని]" అనే పదమును ప్రయోగించడం నిర్గమకాండము 32:9లోనే ప్రారంభమౌతుంది. ఈ పదము తరచుగా వస్తూనే ఉంటుంది, దేవుని నిబంధనకు విధేయులగుటకు మరియు తన ప్రవక్తల మాటలకు చెవియొగ్గుటకు ఇశ్రాయేలు ప్రజలు నిరాకరించడాన్ని ఈ పదము సూచిస్తుంది.

**వచనము 10.** ఆ సమయములో, ప్రజలను **కాల్చివేసెదనని** మోషే ద్వారా **గొప్ప**

**జనమును** చేసెదనని దేవుడు బెదిరించాడు. దేవుని కోపమునకు కారణం ఉంది. ప్రజలు దేవునికి విధేయులగునంత కాలము వారు దేవుని ప్రజలుగా ఉంటారు అని ప్రజలతో దేవుడు చేసిన నిబంధన చెప్తుంది. వారు ఆయన చిత్తమును చేసినంత కాలము, ఆయన వారిని ఆశీర్వదిస్తాడు. ఈ సందర్భములో వారు ఆయన చిత్తాన్ని జరిగించలేదు గనుక, కోపము తెచ్చుకోవడములో దేవుడు న్యాయంగానే ఉన్నాడు మరియు ఇశ్రాయేలుతో చేసిన నిబంధనను నిర్వీర్యం చేసి ఆ దేశాన్ని నాశనము చేసినప్పటికీ కూడా దేవుడు న్యాయంగానే ప్రవర్తించినట్లు ఉండేది.

ఇశ్రాయేలును నాశనము చేయుటలో దేవుడు న్యాయముగా ప్రవర్తించినట్లు ఉండేవాడే, కాని మానవాళిని రక్షించడానికి గొప్ప జనాంగమును లేపుతాననే ఆయన ప్రణాళికను వీడితే ఆయన దేవుడు అయ్యే వాడే కాదు. మోషేకు ఒక ప్రత్యామ్నాయం ఇచ్చాడు. ఆయన యొక్క "ప్లాన్ B" ఏమంటే మోషే ద్వారా ఇశ్రాయేలు పితరులతో చేసిన వాగ్దానములను నెరవేర్చడం.

## మోషే యొక్క విజ్ఞాపన (32:11-13)

**[11]మోషే తన దేవుడైన యెహోవాను బ్రతిమాలుకొని - యెహోవా, నీవు మహాశక్తివలన బాహుబలము వలన ఐగుప్తుదేశములోనుండి రప్పించిన నీ ప్రజలమీద నీ కోపము మండనేల? [12]- ఆయన కొండలలో వారిని చంపునట్లును భూమిమీదనుండి వారిని నశింపజేయునట్లును కీడుకొరకే వారిని తీసికొని పోయెనని ఐగుప్తీయులు ఏల చెప్పుకొనవలెను? నీ కోపాగ్నినుండి మళ్లుకొని నీవు నీ ప్రజలకు ఈ కీడుచేయక దానిగూర్చి సంతాపపడుము. [13]నీ సేవకులైన అబ్రాహామును ఇస్సాకును ఇశ్రాయేలును జ్ఞాపకము చేసికొనుము. నీవు వారితో - ఆకాశనక్షత్రములవలె మీ సంతానము అభివృద్ధిజేసి నేను చెప్పిన యీ సమస్తభూమిని మీ సంతానమున కిచ్చెదననియు, వారు నిరంతరము దానికి హక్కుదారులగుదురనియు వారితో నీతోడని ప్రమాణముచేసి చెప్పితివనెను.**

**వచనము 11.** ఒక న్యాయస్థానములో నిందితుల కొరకు వ్యాజ్యము చేసే వకీలువలె **మోషే** ఇశ్రాయేలీయుల పక్షము తీసుకున్నాడు. ఈ సందర్భములో ఈయన ఒప్పించునట్లు మాట్లాడటాన్ని బట్టి చూస్తే, "నేను మాట నేర్పరిని కాను" అనియు "నేను నోటిమాంద్యము మాటమాంద్యము గలవాడను" (4:10) అని మునుపు మోషే చెప్పిన సాకులపై అనుమానము కలుగుతుంది. అనర్గళంగా, ఆయన చెప్పినట్లుగా చేయవద్దని **దేవుని** బ్రతిమాలుకొనుటకు మోషే ఇక్కడ మూడు వాదనలను వినిపిస్తున్నాడు.

మొదటి వాదన ఏమనగా దేవుడు *తాను చేసినదానిని జ్ఞాపకము చేసుకోవాలి అని.* **నీవు మహాశక్తివలన బాహుబలము వలన ఐగుప్తుదేశములోనుండి రప్పించిన నీ ప్రజలు** అని చెప్పి మోషే ఈ తన ఆలోచనను దేవునికి చెప్పాడు. స్పష్టంగా, ఎంతో కృపాసహితముగా విడిపించిన తన ప్రజలను నాశనము చేయుటకు దేవుడు ఒగ్గకుండా ఉండునట్లు ఆ ఇశ్రాయేలు ప్రజలకు మునుపు ఏమి చేసాడో దేవుడు జ్ఞాపకము చేసుకోవాలని మోషే భావించాడు.

**వచనము 12.** రెండవ వాదన ఏమనగా *ఇతరులు దీని గూర్చి ఏమి చెప్పుకుంటారో అనే దానిని ఆలోచించడం.* ఇశ్రాయేలు దేవుడే వారిని విడిపించాడు అని **ఐగుప్తీయులకు** తెలుసు అని మోషే సూచించాడు; వారు చూసారు మరియు ఆయన శక్తిని ఐగుప్తీయులు గుర్తించారు. ఇప్పుడు అరణ్యములో దేవుడు ఇశ్రాయేలును నాశనము చేస్తే, ఆయన మంచి ఆలోచనలను వారు సందేహిస్తారు. "ఆయన శక్తిమంతుడే గాని చెడ్డ దేవుడు" అని వారు అనవచ్చు. ఒక రకంగా చెప్పాలంటే, "నీ పలుకుబడిని గూర్చి ఒక్కసారి ఆలోచించు" అని మోషే అన్నాడు.

**వచనము 13.** మూడవ వాదన ఏమనగా దేవుడు *తన వాగ్దానములను మరచిపోకూడదు అనేది.* దేవుని వాగ్దానములు **అబ్రాహాము, ఇస్సాకు, మరియు ఇశ్రాయేలు** (యాకోబు), అనువారితో చేయబడినవి, మరియు వేలకొలది **సంతానము** మరియు **భూమి** అందులో వాగ్దానము చేయబడినవి. "నీవు ప్రజలందరినీ నశింపజేస్తే, ఈ ప్రత్యేకమైన వాగ్దానములు నెరవేర్చబడలేవు" అని మోషే చెప్పుచున్నట్లుగా అనిపిస్తుంది.

## దేవుని విచారణ (32:14)

**[14]అంతట యెహోవా తన ప్రజలకు చేసెదనని చెప్పిన కీడునుగూర్చి సంతాపపడెను.**

**వచనము 14.** వాక్యభాగము ప్రకారముగా, మోషే యొక్క వాదనలు దేవుడిని ఒప్పించాయి; ఆయన **సంతాపపడి** తిరిగి "ప్లాన్ A"కు వెళ్లాడు. దేవుడు తనకు చేయమని ముందు చెప్పిన దానిని చేయుటకు మోషే అప్పుడు సిద్ధపడ్డాడు: "దిగివెళ్లుటకు" (32:7).

ఈ వచనము యొక్క అర్థం స్పష్టముగా ఉండగా, ఈ ప్రాముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతుంది: దేవుడు తన మనస్సును ఎలా మార్చుకొనగలడు? పరిశుద్ధ గ్రంథము బోధిస్తున్నట్లుగా మరి దేవుడు మారనివాడు గదా? మలకీ 3:6లో "యెహోవానైన నేను మార్పులేనివాడను గనుక యాకోబు సంతతివారైన మీరు లయముకాలేదు" అని ఆయన చెప్పాడు (సంఖ్యా. 23:19; యాకోబు 1:17 చూడండి) చూడండి. మరి, 32:14లో చెప్పినట్లుగా దేవుడు "సంతాపపడెను" అని చెప్పడం ఎలా సాధ్యం?

"మనస్సు మార్చుకొనెను" (NASB; NRSV) అని అనువదింపబడిన נָחַם (*nacham*) అను పదము "మానుకోవడం" (NKJV; NIV; NAB; NJB; ESV) అని కూడా అనువదింపబడింది. KJV అనువాదములో అయితే "పశ్చాత్తాప పడెను"అని ఉంది, ఈ పదము పరిశుద్ధ గ్రంథము చదివే వారిని మరింత సంశయానికి గురిచేసింది. "పరిశుద్ధుడైన, పాపములేని దేవుడు ఎలా పశ్చాత్తాపపడతాడు?" అని ఒకరు అడగవచ్చు. Walter C. Kaiser, Jr., అనే పండితుడు ఈ విలువైన వివరణ ఇచ్చాడు:

> దేవుని పశ్చాత్తాపం లేదా "మానుకోవడం" అనేది మానవరూపక భాష (అంటే దేవుడు మానవుల పరిభాషలో వివరించడం) మరియు సరియైన కారణములు ఉన్నప్పుడు మనుషుల పట్ల దేవుడు తన కార్యములను మరియు మనోభావాలను

మార్చుకొనగలడు మరియు మార్చుకుంటాడు అని దీని ద్వారా మనకు తెలుస్తుంది, కానీ తన మూల యథార్థతను లేదా గుణాన్ని మాత్రం ఆయన ఖచ్చితముగా మార్చుకోడు (కీర్తనలు 99:6; 106:45; యిర్మీ. 18:8; ఆమోసు 7:3, 6; యోనా 3:10; యాకోబు 5:16 పోల్చి చూడండి). దేవుడు పశ్చాత్తాపపడటానికి మూడు నేపథ్యాలు ఉన్నాయి: (1) విజ్ఞాపన (ఆమోసు 7:1-6 చూడండి); (2) ప్రజల పశ్చాత్తాపము (యిర్మీ. 18:3-11; యోనా 3:9-10); మరియు (3) దయ (ద్వితీ. 32:36; న్యాయాధి. 2:18; 2 సమూ. 24:16).[15]

హెబ్రీ పదమైన *nacham* తరచుగా దేవుని యొక మనసు మార్చుకోనుటకు ఉపయోగించగా, పాపము నుండి మానవుని పశ్చాత్తాపం కొరకు మరింత సామాన్యమైన పదం שׁוּב (*shub*) ఉపయోగించబడింది.

"ప్రభువు తన మనసును మార్చుకొనెను" అనునది అతడు ఇంతకుముందున్న వైఖరి లేదా పరిస్థితులలో మార్పు ఆధారంగా ఇశ్రాయేలు వారి పట్ల చర్య తీసుకొనెను అని అర్థము. ఈ సందర్భంలో, దేవుని యొక్క మార్పును ఉత్పత్తి చేసిన పరిస్థితిలోని క్రొత్త కారకం ఏమనగా మోషే యొక్క మధ్యవర్తిత్వం. అయితే, ఒకరి పట్ల దేవుని యొక్క ప్రవర్తనను మార్చుకొనుట అనునది తన గుణములో, మానవాళిని గూర్చి ఉన్న తన ప్రాథమిక ప్రణాళికలో, మరియు తన ఉద్దేశంలో అతడు మార్పులేనివాడుగా ఉండునన్న వాస్తవం నుండి తీసివేయదు.

## ఇశ్రాయేలు యొక్క శిక్ష (32:15-35)

### కలుషితమైన నీటిని త్రాగుట (32:15-24)

**15మోషే శాసనములుగల రెండు పలకలను చేత పట్టుకొని కొండ దిగి వచ్చెను. ఆ పలకలు ఇరుప్రక్కలను వ్రాయబడినవి; అవి ఈ ప్రక్కను ఆ ప్రక్కను వ్రాయబడియుండెను. 16ఆ పలకలు దేవుడే చేసినవి; ఆ పలకల మీద చెక్కబడిన వ్రాత దేవుని చేవ్రాత. 17ఆ ప్రజలు పెద్ద కేకలు వేయుచుండగా యెహోషువ ఆ ధ్వని విని - పాళెములో యుద్ధ ధ్వని అని మోషేతో అనగా 18అతడు - అది జయధ్వని కాదు, అపజయధ్వని కాదు, సంగీతధ్వని నాకు వినబడుచున్నదనెను. 19అతడు పాళెమునకు సమీపింపగా, ఆ దూడను, వారు నాట్యమాడుటను చూచెను. అందుకు మోషే కోపము మండెను; అతడు కొండ దిగువను తన చేతులలో నుండి ఆ పలకలను పడవేసి వాటిని పగుల గొట్టెను. 20మరియు అతడు వారు చేసిన ఆ దూడను తీసికొని అగ్నితో కాల్చి పొడిచేసి నీళ్లమీద చల్లి ఇశ్రాయేలీయులచేత దాని త్రాగించెను. 21అప్పుడు మోషే - నీవు ఈ ప్రజలమీదకి ఈ గొప్ప పాపము రప్పించునట్లు వారు నిన్ను ఏమి చేసిరని అహరోనును నడుగగా 22అహరోను - నా యేలినవాడా, నీ కోపము మండనియ్యకుము. ఈ ప్రజలు దుర్మార్గులను మాట నీ వెరుగుదువు. 23వారు - మాకు ముందు నడుచుటకు ఒక దేవతను చేయుము; ఐగుప్తులోనుండి మమ్మును రప్పించినవాడగు ఈ మోషే యేమాయెనో మాకు తెలియదనిరి. 24అందుకు నేను - ఎవరియొద్ద బంగారము ఉన్నదో**

**వారు దానిని ఊడదీసి తెండని చెప్పితిని. నేను దాని అగ్నిలో వేయగా ఈ దూడ యాయననెను.**

**వచనము 15. రెండు పలకలు** అనునవి **సాక్ష్యము యొక్క** పలకలు (31:18 చూడండి). "సాక్ష్యము"గా ఉన్న శాసనముల యొక్క ఆలోచన అనునది ఇశ్రాయేలు కొరకు దేవుని యొక్క చిత్తమును శాసనములు సాక్ష్యమిస్తున్నాయి మరియు శాసనములు మీరితే, దేవుని యొక్క చిత్తమును తిరస్కరించినా వారికి ఎదురే సాక్ష్యమిస్తున్నాయి అని సూచిస్తుంది. పలకలు పది ఆజ్ఞలు మాత్రమే కలియున్నవని సాధారణంగా ఊహించబడుతుంది. ఈనాడు సాధారణంగా ఉండే చిత్రాల ప్రాతినిధ్యాల వలె కాకుండా, ఈ పలకలు **రెండు వైపుల వ్రాయబడ్డాయి.**

**వచనము 16. ఆ పలకలు దేవుడు చేసినవి; మరియు పలకల మీద చెక్కబడిన వ్రాత దేవుని చేవ్రాత** కాబట్టి, ప్రజలు శిక్షింపబడకుండా ఆయన ఆజ్ఞలు విచ్ఛిన్నం చేయలేకపోయారు. John I. Durham గమనించిన విధంగా ఈ ప్రకటన యొక్క ఉద్దేశం "దేవుడే ఆజ్ఞలకు మరియు వాటి వెనుక ఉన్న అధికారమునకు మూలమని నిర్ధారించుట."[16] తన సొంత "వ్రేలితో" వ్రాయబడిన, పలకల యొక్క ఉత్పత్తిలో దేవుని యొక్క భాగమును లేఖనము వక్కాణిస్తుంది (31:18).

**వచనము 17. యెహోషువ** పర్వతము యొక్క సగభాగము వరకు పైకి వెళ్లి అక్కడ మోషే తిరిగిరాక కొరకు ఎదురుచూచెను. పర్వతము యొక్క పైభాగము నుండి మోషే తిరిగి రాగా, యెహోషువ తనకు వినబడుచున్న పాళెములోనుండి వచ్చుచున్న శబ్దములు **యుద్ధ శబ్దము -** ముఖ్య అధిపతియైన, మోషే యొక్క తిరిగి రాక కొరకు అవసరమున్న శబ్దమువలె ఉన్నదని వివరించెను.

**వచనము 18.** అయితే, మోషే, దేవుడు తనకి చెప్పినది తెలుసుకొని ఆ శబ్దమును ఖచ్చితముగా సంగీత **శబ్దము**గా వివరించగలిగెను. ఈ వచనము ఒక కవిత్వముగా NASB ముద్రిస్తుంది, ఇది 15:1-18లో ఉన్న కవిత్వపు భాగమువలె ఉంటుంది.

**వచనము 19.** కథలో ముందు, దేవుని యొక్క కోపము నొక్కి చెప్పబడింది (32:10). ప్రజలను ఆయన కోపముతో నాశనము చేయవద్దని మోషే దేవుని కోరెను. మోషే మధ్యవర్తిత్వం కారణంగా, మధ్యవర్తియైన, మోషే, తన ప్రజల పాపాలను నిర్లక్ష్యం చేయడానికి ఇష్టపడేంత దయామయుడని, చదువరికి అభిప్రాయం కలుగవచ్చు. అయితే, అలాంటి దృక్పథం, మోషే స్థానమును తప్పుదోవ పట్టిస్తుంది. ప్రజల పాపమును క్షమించమని మోషే ఎన్నడూ ఉద్దేశించలేదు. వారు చేసినదానికి వారు శిక్ష అనుభవించకుండా ఉండాలని అతడు అడుగలేదు. బదులుగా, దేవుని ఉగ్రత రాకుండా ఉండాలని, ఆయన విమోచించిన ప్రజలను నాశనం చేయకుండా దేవుణ్ణి ఆపివేయాలనునది తన ఉద్దేశం.

**కొండ దిగువ భాగమునకు** మోషే సమీపించినప్పుడు, అతడు ప్రజల మతభ్రష్టత్వాన్ని ప్రత్యక్షంగా చూశాడు. అతని ప్రతిస్పందన దేవుని ప్రతిస్పందనను ప్రతిబింబించినది (32:10); మోషే కోపపడెను. నిబంధన యొక్క నియమములను వ్రాసియుంచిన **పలకలు** అతను క్రింద **పడవేసెను**. దాని ఫలితముగా, పలకలు **పగిలిపోయెను**, అది నిబంధన విరిగిపోయినట్లు సూచిస్తుంది.[17]

**వచనము 20.** తరువాత, మోషే ఆ **దూడను తీసికొని** మరియు **దానిని కాల్చివేసెను.** అప్పుడు దానిని **పొడిచేసి, నీళ్లల్లో** దానిని కలిపి, ప్రజలు **దానిని త్రాగునట్లు** చేసెను. వారి పాపాన్ని పంచుకున్నట్లు ఇది స్పష్టంగా తెలియజేయవచ్చు; నీటిలో పాలుపంచుకున్న వారందరూ విగ్రహారాధనను గూర్చి దోషులుగా ఉన్నారు. కొందరు వ్యాఖ్యాతలు ఈ చర్యను సంఖ్యాకాండము 5:11-31లో చెప్పబడిన "చేదునీళ్లతో" అనుబంధించెను. అక్కడ వ్యభిచారముతో పట్టబడిన స్త్రీ గుడారము నేల మీద ఉన్న దుమ్ము కలిపిన నీళ్లు త్రాగుటకు బలవంతము చేయబడును. ఆమె జారత్వములో దోషిగా ఉండినయెడల, నీళ్లు త్రాగుట అనునది తన దోషమును స్పష్టము చేస్తుంది. ఆ ఆచారమునకు మరియు ఇశ్రాయేలీయులు నీళ్లు త్రాగుటకు మధ్యనున్న సారుప్యత వాస్తవముగా ఇశ్రాయేలీయులు బంగారు దూడను ఆరాధన చేసినందున ఆత్మీయ వ్యభిచారములో దోషులుగా ఉన్నారు అను వాస్తవములో దాగి ఉంటుంది.[18]

**వచనము 21.** ప్రజల తిరుగుబాటును గూర్చి **మోషే అహరోనును** కూడా ఎదిరించెను. ముందు, దూడను చేసుకొనుట ద్వారా ప్రజలు నిందించబడ్డారు; ఈ వచనములో ప్రజల మీదకు **గొప్ప పాపము** తెచ్చినందుకు మోషే అహరోనును నిందించెను. నిజానికి, ఈ వ్యవహారంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ దోషులుగా ఉన్నారు. ప్రజల అభ్యర్థనను నిరాకరించుట ద్వారా అహరోను ప్రభువుకు నిలకడగా ఉండియుండవలసినది. తప్పు చేయుటకు వారికి నిర్ధారణ ఇచ్చుటకు బదులు, సరైన మార్గంలో వారిని అతడు నడిపించియుండవలసినది. వారు "విచ్చలవిడిగా తిరుగుటకు" అహరోను వారిని విడిచిపెట్టెను అను 25వ వచనం చెప్పుచున్నది.

**వచనము 22.** విగ్రహం యొక్క ఉనికిని **ప్రజలపై** నిందించుట ద్వారా **అహరోను** ప్రతిస్పందించెను. ఇశ్రాయేలీయులు **దుర్మార్గులని** అతడు మోషేకు జ్ఞాపకము చేసెను. వారు అవిశ్వాసమునకు దిగజారిపోయారని నమ్ముటకు మోషే వారి సణుగుడును మరియు అనేకమార్లు వారు ఫిర్యాదులు చేయుట స్పష్టముగా అనుభవించెను.

**వచనములు 23, 24.** ఆవును నిర్మించినప్పటి అహరోను యొక్క సంఘటన అనునది వాస్తవం - ఒక విధంగా. వారి బంగారమును తీసికొని మరియు **దానిని అగ్నిలో** విసురుట ద్వారా ప్రజలతో సహకరించానని అహరోను ఒప్పుకొనెను, కానీ అప్పుడు కేవలం రహస్యంగా ఈ దూడ ఉద్భవించినట్లు అతడు పేర్కొనెను. ఆ అగ్నిలో నుండి పూర్తిగా ఏర్పడిన దూడ వచ్చినది అను ప్రకటన చాలా హాస్యాస్పదంగా నవ్వు పుట్టించేదిగా ఉన్నది.

అహరోను యొక్క వివరణకు మోషే యొక్క ప్రతిస్పందన కానీ లేదా దేవుని యొక్క ప్రతిస్పందన కానీ నిర్గమకాండములో నమోదు చేయబడలేదు. అయితే, దేవుడు అహరోనును నశింపజేయుటకు, అతనిమీద బహుగా కోపపడెను, కానీ అప్పుడు మోషే బతిమాలుకొనెను అని ద్వితీయోపదేశకాండము 9:20 చెప్తుంది. అందువలన, విగ్రహారాధికులను తరువాత చంపినా అహరోను యొక్క జీవితం తప్పించబడింది.

## మూడు వేలమంది లేవీయులచే చంపబడుట (32:25-29)

**25ప్రజలు విచ్చలవిడిగా తిరుగుట మోషే చూచెను. వారి విరోధులలో వారికి ఎగతాళి
కలుగునట్లు అహరోను విచ్చలవిడిగా తిరుగుటకు వారిని విడిచిపెట్టి యుండెను.
26అందుకు మోషే పాళెము యొక్క ద్వారమున నిలిచి - యెహోవా పక్షమున నున్న
వారందరు నా యొద్దకు రండి అనగా లేవియులందరును అతని యొద్దకు కూడి వచ్చిరి.
27అతడు వారిని చూచి - మీలో ప్రతివాడును తన కత్తిని తన నడుమున కట్టుకొని
పాళెములో ద్వారము నుండి ద్వారమునకు వెళ్లుచు, ప్రతివాడును తన సహోదరుని
ప్రతివాడు తన చెలికానిని ప్రతివాడు తన పొరుగువానిని చంపవలెనని ఇశ్రాయేలీయుల
దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడనెను. 28లేవీయులు మోషే మాట చొప్పున
చేయగా, ఆ దినమున ప్రజలలో ఇంచుమించు మూడువేలమంది కూలిరి. 29ఏలయనగా
మోషే వారిని చూచి - నేడు యెహోవా మిమ్మును అశీర్వదించునట్లు మీలో ప్రతివాడు తన
కుమారుని మీద పడియేగాని తన సహోదరుని మీద పడియేగాని యెహోవాకు మిమ్మును
మీరే ప్రతిష్ఠ చేసికొనుడనెను.**

ప్రజల యొక్క పాపానికి శిక్ష అప్పటికే ప్రారంభమైనది. పలకలు పగిలిపోవుట వారు చూసారు, మరియు వారి విగ్రహముతో కలిపిన చేదు నీటిని వారు త్రాగారు. ఇప్పుడు శిక్ష మరింత భయంకరముగా మారినది; "పాపము వలన వచ్చు జీతము మరణము" (రోమా. 6:23) అని వారు ప్రత్యక్షముగా నేర్చుకున్నారు మరియు విగ్రహారాధన ఒక ముఖ్యమైన నేరం.

**వచనము 25.** మోషే లేనప్పుడు పాళెము యొక్క బాధ్యతను **అహరోనుకు** మరియు హూరుకు స్పష్టముగా విడిచిపెట్టాడు (24:14). అహరోను ప్రజల మీద ఒక నాయకునిగా తన బాధ్యతను నిర్వర్తించుటలో విఫలమాయెను అనునది అప్పటికే గమనించవలసిన విషయం (32:21-24). ఇప్పుడు **వారు విచ్చలవిడిగా తిరుగుటకు అతడు వారిని విడిచిపెట్టెను** అను వాక్యము ద్వార అహరోను యొక్క వైఫల్యం స్పష్టముగా ఉంది. వారి విలాసం కారణంగా, వారి **విరోధులలో వారు ఎగతాళిగా తయారైరి** (32:12; ద్వితీ. 28:37 చూడండి). "ఎగతాళి" (שִׁמְצָה, *shimtsah*) అను అరుదైన పదం హానికరమైన గుసగుస అను ఆలోచనను కలిగియుంటుంది.

**వచనము 26.** యెహోవా కొరకు నిలబడుటకు మోషే ఇశ్రాయేలీయులందరికి అవకాశమును కల్పించెను: **యెహోవా పక్షమున నున్నవారందరూ నా యొద్దకు రండి**! లేవీయులు మాత్రమే స్పందించిరి.

**వచనములు 27, 28.** వారు ఏమి చేయుటకు అడుగబడినారో లేవీయులు అర్థముచేసుకున్నట్టు ఏ సూచనా లేదు; కానీ వారికి చెప్పినప్పుడు, వారు విధేయులైరి. వారు అమలుచేసిన వాటికి దగ్గరగా ఉన్నవారితో సంబంధము లేకుండా - **సహోదరుడైనా, స్నేహితుడైనా** లేదా **పొరుగువారైనా కత్తితో** చంపుకుంటూ వారు పాళెమంతా వెళ్లిరి. **సుమారు మూడువేల మంది** హతముచేయబడిరి. బంగారు దూడను ఆరాధించుటలో ఈ ప్రజలు మాత్రమే పాల్గొనిరి అనునది సాధ్యమై యుండగా, వీరే మతభ్రష్టత్వపు నాయకులని ఎక్కువగా చెప్పవచ్చు.

**వచనము 29.** శిక్ష ముగిసిన తరువాత, **యెహోవాకు** తమను తాము **ప్రతిష్ఠించుకొనమని** మోషే లేవీయులకు ఆజ్ఞాపించెను. ఈ నిర్ణయం అనునది సమర్పణ చేయడం కొరకు లేవీయులకు యెహోవా అర్హత కల్పించెను అని తెలుపుటకు. ఈ ఎంపిక కారణంగా, వారు యాజక తెగగా మారిరి మరియు ప్రత్యేకముగా దేవునిచే దీవించబడిరి.

## క్షమాపణ మరియు శిక్ష (32:30-35)

**30 మరునాడు మోషే ప్రజలతో - మీరు గొప్ప పాపము చేసితిరి గనుక యెహోవా**
**యొద్దకు కొండయెక్కి వెళ్లెదను; ఒకవేళ మీ పాపమునకు ప్రాయశ్చిత్తము చేయగలనేమో**
**అనెను. 31 అప్పుడు మోషే యెహోవా యొద్దకు తిరిగి వెళ్లి - అయ్యో యీ ప్రజలు గొప్ప**
**పాపము చేసిరి; వారు బంగారు దేవతను తమకొరకు చేసికొనిరి. 32 అయ్యో నీవు వారి**
**పాపమును ఒకవేళ పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములోనుండి నా**
**పేరు తుడిచివేయుమని బతిమాలుకొనుచున్నాననెను. 33 అందుకు యెహోవా - యెవడు**
**నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంథములోనుండి తుడిచి వేయుదును. 34 కాబట్టి**
**నీవు వెళ్లి నేను నీతో చెప్పినచోటికి ప్రజలను నడిపించుము. ఇదిగో నా దూత నీకు**
**ముందుగా వెళ్లును. నేను వచ్చు దినమున వారి పాపమును వారి మీదకి రప్పించెదనని**
**మోషేతో చెప్పెను. 35 అహరోను కల్పించిన దూడను ప్రజలు చేయించినందున యెహోవా**
**వారిని బాధపెట్టెను.**

**వచనము 30.** ప్రజలను నాశనం చేయుటను గూర్చి దేవుడు మనసు మార్చుకొనెను (32:10, 14). అయినప్పటికీ, ప్రజల యొక్క **గొప్ప పాపమునకు** ప్రాయశ్చిత్తం అవసరమైయున్నది; వారు ఇంకను క్షమించబడవలసిన అవసరమున్నది. **మోషే** ప్రజలను వారి యొక్క పాపము కొరకు గద్దించెను, కానీ వారి కొరకు **ప్రాయశ్చిత్తము చేయుటకు** మోషే సమ్మతించెను. అలా చేయుటకు, అతడు **యెహోవా** సన్నిధిలో నిలువబడుటకు పర్వతము పైకి మరియొక మారు వెళ్లవలసివచ్చింది.

**వచనము 31.** యెహోవాకు మోషే చేసిన నివేదన అనునది క్లుప్తమైనది. దేవునికి సాకులు చెప్పే బదులు, ఇశ్రాయేలు యొక్క పరాజయాన్ని వినయపూర్వకముగా ఒప్పుకున్నాడు. అతడు **అయ్యో** అను ఆశ్చర్యార్థకంతో ప్రారంభించెను, అది ఉద్వేగపూరితమైన నివేదికను సూచిస్తుంది; వారు చేసిన దానికి ప్రజలు నిజముగా దుఃఖిస్తున్నారు. అప్పుడు మోషే ప్రజలు **గొప్ప పాపము చేసిరని** చెప్పెను. חֲטָאתֶם חֲטָאָה גְדֹלָה (*ch*$^{a}$*ta'them ch*$^{a}$*ta'ah g*$^{e}$*dolah*) అను ఖచ్చితమైన హెబ్రీ పరిభాషను "ఒక గొప్ప పాపమును పాపము చేసిరి" (KJV) అని అక్షరార్థముగా అనువదించవచ్చు. ఈ అధ్యాయములో "గొప్ప పాపము" అను వాక్యము మూడవ సారి కనబడుతుంది (32:21, 30, 31). విగ్రహారాధన అను దుఃఖకరమైన పాపము ప్రత్యేకముగా పేరుపెట్టబడినది: **వారు బంగారు దేవతను తమకొరకు చేసికొనిరి.**

**వచనము 32.** అప్పుడు మోషే **వారి పాపమును క్షమించమని** దేవునిని అడిగెను. పాత నిబంధన సమయాలలో దేవుని యొక్క విమోచించబడిన ప్రజలు ఆయనతో

సంబంధమును కలిగియుండిరి అది క్షమాపణ కోరే అవకాశముతో కూడా చేర్చబడియున్నది. క్షమాపణ కొరకు ఉన్న ఈ ప్రార్థనలు ప్రత్యేకమైన బలితో అనుబంధించనవసరం లేదు, కానీ ఆయన కృపా స్వభావం మరియు ప్రార్థన చేయు వ్యక్తితో ఆయన సంబంధం ఆధారముగా దేవుడు తనంతట తాను మంజూరు చేయగలడు.

ఈ శైలి ఆసక్తికరంగా ఉన్నది: మోషే వాక్యమును మొదలుపెట్టెను కానీ ఎప్పటికి ముగించలేదు. బదులు, ప్రత్యామ్నాయ అభ్యర్థన చేయుటకు - dash సూచిస్తున్నట్లు - తనకు తాను అంతరాయమును కలిగించుకొనెను. “Aposiopesis” అను ఈ ప్రసంగ రూపము సాధారణముగా దృఢమైన భావమును సూచిస్తుంది. “అది పూర్తి అవ్వక మునుపే ఆ ఆలోచనను హఠాత్తుగా బద్దలుకొట్టుట”[19] అని అది నిర్వచించబడింది. “మీరు వారిని క్షమిస్తే, దయచేసి అలా చేయండి; లేకపోతే, **నీ గ్రంథములో నుండి నా పేరు తుడిచివేయుము**,” అని మోషే చెప్పుచున్నాడు. తన తోటి ఇశ్రాయేలీయుల కొరకు ఉన్న మోషే యొక్క భావన యొక్క లోతు ఈ అభ్యర్థనలో కనుపరచబడుతుంది. ఆయన కనికరం పౌలును (రోమా 9:3) మరియు మన కొరకు పాపముగా చేయబడిన యేసును కూడా గుర్తుకు తెచ్చినది (2 కొరింథీ. 5:21).

దేవునికి ఇష్టమైనవారిని గూర్చి తెలుపు పుస్తకము యొక్క ప్రస్తావన మొదటిసారిగా బైబిల్ లో మోషే చేసిన ఈ వ్యాఖ్యలో కనిపిస్తుంది (కీర్తనలు 69:28; యెషయా 4:3; యెహె. 13:9; దాని. 12:1; మలకీ 3:16; లూకా 10:20; ఫిలిప్పీ. 4:3; హెబ్రీ. 12:23; ప్రకటన 3:5; 13:8; 17:8; 20:12, 15; 21:27). వారి పౌరుల పేరులను కలిగియున్న ఒక నమోదు పట్టికను కలిగియున్న పురాతన నగరాల ఆచారము నుండి ఈ చిత్రం బహుశా తీసికొనబడినది. ఒక వ్యక్తి ఒక పౌరునిగా తన స్థానమును కోల్పోతే లేదా మరణిస్తే, తన పేరు పట్టికలో నుండి తుడిచివేయబడును.

**వచనము 33. యెవడు నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంథములో నుండి తుడిచివేయుదును**, అని చెప్తూ యెహోవా మోషే అభ్యర్థనకు స్పందించెను. యుగములంతా వాస్తవముగా ఉన్న ఒక సాధారణ సూత్రమును ఈ వాక్కులు కలిగియున్నవి: వారి సొంత పాపములకు మాత్రమే ప్రజలు బాధ్యత కలిగియున్నారు. “పాపము చేయువాడే మరణము నొందును . . . దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును” అని యెహెజ్కేలు (యెహె. 18:20).

పాత నిబంధనలో ప్రత్యేకముగా సామజిక దోషము అను భావము కలదు - ఒక విధంగా ఒక వ్యక్తి యొక్క దోషము ప్రజలందరినీ దోషులగా మారుస్తుంది. ఇంకా, నిబంధనతో మరియు ధర్మశాస్త్రముతో అనుబంధించియున్నఆశీర్వాదాల యొక్క వాగ్దానము మరియు శాపాల యొక్క బెదిరింపు జాతి మొత్తానికి ఉద్దేశించబడినది కానీ, దేశములోని వ్యక్తిగత వ్యక్తులకు కాదు. అయినప్పటికీ, వారి పాపమును గూర్చి వాస్తవముగా దోషులుగా ఉన్నవారు మాత్రమే వారి పాపముల కొరకు దేవునికి లెక్క అప్పజెప్పవలసియున్నది.

**వచనము 34.** ఆ సందర్భములో పాపము చేసినవారిని యెహోవా క్షమించెనో లేదో, లేదా ఎంత మట్టుకు క్షమించేనో, అనునది వాక్యభాగము కనుపరచదు.

ఇశ్రాయేలీయులను నాశనం చేయకూడదు అను దేవుని యొక్క నిర్ణయంలో క్షమాపణ అనునది స్పష్టమవుతున్నది. అయితే, తన ప్రజలను శిక్షించుటకు దేవుడు ఉద్దేశించెను. **నేను శిక్షించు దినము** అనగా ప్రజలకు బదులుగా మోషే దేవునికి మొరపెట్టుకున్న దినమైయుండవచ్చు. అలా అయితే, వారి **పాపముల** కొరకు **వారిని శిక్షించెదను** అను ఆయన యొక్క ఉద్దేశమును దేవుడు ప్రకటిస్తున్నాడు. మరియొక వైపు, ఆ భావన భవిష్యత్తును కూడా సూచించవచ్చు. ఆ సందర్భములో, ఆయన తన ప్రజలతో ఉండునని మరియు వారికి శిక్ష అవసరమైనప్పుడు వారిని శిక్షించెదను అని దేవుడు చెప్పుచున్నాడు.

ఆయన ప్రజలను శిక్షించును అను దేవుని యొక్క ప్రకటనకు అనుబంధముగా, మోషే యొక్క ఆజ్ఞను ఆయన మళ్లీ చెప్పెను: **నేను నీతో చెప్పిన చోటుకి ప్రజలను నడిపించుము.** అది దేవుడు ఇలా చెప్పుచున్నట్లుగా ఉన్నది, "ప్రజలకు నేను ఏమి చేయుదునో అని చింతింపకు. నేను నీతో చేయమని చెప్పినది చేయుము." **నా దూత నీకు ముందుగా వెళ్లును** అని అప్పుడు దేవుడు జత చేసెను. ఇశ్రాయేలునకు ముందు ఆయన దూత వెళ్లును అని చెప్పుట ద్వారా, వారు విఫలీకృతులైనప్పటికీ, వారిని వాగ్దాన భూమిలోనికి తీసుకుని వెళ్లెదనని, యెహోవా ప్రజలకు హామీ ఇచ్చెను. ఈ దూత ఇంతకు ముందు చర్చించబడినది (23:20, 21 పైనున్న వ్యాఖ్యలు చూడుడి). కొన్నిసార్లు ఆ దూత దేవుని యొక్క సన్నిధితో సమానంగా ఉంది, కానీ ఈ సందర్భములో దూత ప్రజలతో వెళ్లుట అనునది వారి మధ్యలో ఉండుటకు దేవుని యొక్క అయిష్టతతో విరుద్ధముగా ఉన్నది (33:2, 3). అందువలన, ఈ వాక్యభాగంలో "దూత" అనునది దేవునితో సమానంగా లేదు.

**వచనము 35. యెహోవా వారిని బాధపెట్టెను** అని చెప్పుటతో అధ్యాయము ముగిసినది. స్పష్టముగా, ఈ చర్య వారి పాపము కొరకు ఉన్న మూడవ శిక్ష. వారు విగ్రహమును కలిపిన కలుషితమైన నీటిని త్రాగిరి, మరియు తిరుగుబాటు చేసిన మూడువేల మంది నాయకులు చంపబడిరి. ఇప్పుడు వారిపైకి తెగులు రప్పించుట ద్వారా దేవుడు "ప్రజలను బాధపెట్టెను." ఈ శిక్షను గూర్చి ఈ విధమైన వివరణలు మరింతగా ఇవ్వబడలేదు. బంగారు దూడతో కూడుకొనియున్న పాపము సంభవించిన వెంటనే తెగులు రావాల్సిన అవసరం లేదు అని Umberto Cassuto వ్రాసెను. అతను మరింతగా ఇలా వివరించెను,

> దీనికి అర్థము ఒక సామూహిక శిక్షగా, కొన్ని అపరిమితమైన సమయంలో, ఆయన సందర్శించిన దినమున సందర్శించి, యెహోవా ప్రజలను తెగులుతో బాధపెట్టెను. ఎలా మరియు ఎప్పుడు శిక్ష వారిని బాధించెను అనునది బైబిలు గుర్తించలేదు, కానీ ముందు ఉన్న వచనం యొక్క అంశమును ముగించుటకు, మరియు ముందుగా అది ప్రకటించబడినట్లు, అది జరిగినదని ఈ స్థానములో మనకు తెలుపుటకు మాత్రం ప్రస్తావించబడినది.[20]

దేవుని యొక్క ఉగ్రతకు మరియు ఆయన శిక్షకు మధ్య ఉన్న వ్యత్యాసమును నిర్గమకాండము 32 తేటపరుస్తుంది. ప్రజలు పాపము చేసినప్పుడు, వారిని నాశనం

చేయునని దేవుడు భయపెట్టెను. ఆయన అలా చేసినట్లైతే, ఆయన ప్రజలపై ఉన్న ఆయన నాశనం అనునది ఆయన ఉగ్రతకు ఒక ఉదాహరణ అయ్యుండొచ్చు. ఎక్కువ కొలతలు తీసుకొనుటలో మరియు ఆయన నిబంధనను లెక్కచేయని ప్రజలను మరియు ఆయన ధర్మశాస్త్రమునకు అవిధేయులైన ప్రజలను నశింపజేయుట ద్వారా ఆయన నీతిమంతునిగా ఎంచబడియుండవచ్చు. అయితే, ఆయన ప్రజలకు వ్యతిరేకముగా ఆయన ఉగ్రతను అమలు చేయుట నుండి ఆయన మానుకొనెను. దేవునికి వ్యతిరేకముగా వారు చేసిన పాపము యొక్క గంభీరత అర్థముచేసికొనుటకు, ప్రజలు ఇంకను శిక్షింపబడవలసి యున్నది, లేదా శిక్ష పొందవలసిన అవసరమున్నది. అందువలన, వారిని పూర్తిగా నాశనం చేయకుండా ఆయన వారిని శిక్షించెను.

## అన్వయము

### నిబంధన యొక్క ఉల్లంఘనము (అధ్యా. 32)

నిర్గమకాండము 19 *నిబంధన చేయుటను* గూర్చి చెబుతుంది. నిర్గమకాండము 20-23 ఈ ఒడంబడికలో భాగాలుగా ఉన్న మంచి చట్టాలను గుర్తిస్తాము. నిర్గమకాండము 24 నిబంధనను దృవీకరించే వేడుకను వివరిస్తుంది. తరువాత మోషే ధర్మశాస్త్రాన్ని పొందుకొనుటకు నలభై రోజుల పాటూ సీనాయి పర్వతం పైకి వెళ్లాడు (24:18). ఇశ్రాయేలీయులకు అంతా బానే ఉంది. తరువాత, నిర్గమకాండము 32లో, *నిబంధన యొక్క ఉల్లంఘనమును* గూర్చి చదువుతాము.

నేటి సంఘము ఇశ్రాయేలీయులకు దేవునితో గల అదే సంబంధమును కలిగి ఉంది. వారు ఆయన నిబంధనా ప్రజలు, మరియు మనము ఇప్పుడు ఆయన యొక్క నిబంధనా ప్రజలము. వారు నిబంధనను ఉల్లంఘించినట్లే, మనము కూడ నేడు నిబంధనను ఉల్లంఘించవచ్చు. అందువలన, ఇశ్రాయేలీయుల తప్పిదముల నుండి మనము పాఠము నేర్చుకొనవచ్చు.

*వారి యొక్క పాపము ఏమిటి?* విగ్రహారాధన - యెహోవా దేవునికి ప్రత్యామ్నాయంగా వేరొక దేవుడు! నేడు మన పాపములలో, విగ్రహారాధన అనేకమందికి ప్రాథమికమైనది: మనము దేవునికి ముందు ఎవరినైనా లేదా దేన్నైనా పెట్టుకుంటాము. అదే విగ్రహారాధన.

*ఇశ్రాయేలీయుల యొక్క పాపమునకు గల కారణాలేమిటి?* (1) *అసహనము* (32:1). ఇశ్రాయేలు ప్రజలు నాలుగు వందల సంవత్సరాలు ఇగుప్తులో గడిపారు, కానీ వారు ధర్మశాస్త్రము కొరకు నలభై దినములు కూడ వేచి యుండలేకపోయారు! (2) *వారు చూడగలిగే ఒక దేవుడు ఉండాలనే ఒక కోరిక* (32:4). దేవుడు ఆత్మ (యోహాను 4:24) మరియు మానవ కళ్ల ద్వారా ఆయనను చూడలేము. మనము విశ్వాసము ద్వారా నడువవలెను గాని దృష్టి చేత కాదు; కానీ మోషే సమయము నుండి ఇప్పటివరకు, ప్రజలు చూడబడుతున్న లేదా కనీసం దేవుడు బ్రతికే ఉన్నాడు లేదా మంచిగా ఉన్నాడు అని ఒక బాహ్య స్పష్టత కలిగిన దేవుణ్ణి కోరుకుంటున్నారు.

(3) *దేవుడు వారి కొరకు చేసిన వాటిని జ్ఞాపకముంచుకొనుటలో మరియు ఘనపరచుటలో విఫలులైరి* (32:9). ఇశ్రాయేలీయులు మూర్ఖులుగా ఉన్నారు మరియు దేవుడు వారికొరకు చేసిన వాటిని మరచిపోయెంత దిగజారిపోయిరి; వారి మతిమరుపు మరియు కృతజ్ఞత లేని తత్వం వారిని పాపములోకి నడిపించింది. (4) *మోహము* (32:6, 19). దేవునిని గూర్చిన తప్పు ఆలోచన కలిగియుండుట వలన ఈ సందర్భములో ఖచ్చితముగా జరిగిన మోహపు కార్యకలాపాలు జరిగాయి (32:23, 24; రోమా. 1:22-25 చూడండి). సత్య దేవుని తిరస్కరించుట అనునది ఎప్పటికి ప్రజలు ఇంకా పాపులుగా మారుటకు ఆహ్వానించుట. (5) *బలహీనమైన నాయకత్వం* (32:25). అహరోను వారి పాపమునకు కొంత వరకు బాధ్యుడు.

*వారి పాపము యొక్క త్వరితమైన ఫలితాలు ఏవి?* (1) వారిని నశింపజేయుటకు మొగ్గు చూపుట అనునది దేవుని యొక్క మొదటి స్పందన (32:9, 10). (2) మంచి నాయకునిగా మోషే మొదట స్పందించెను; వారికి బదులు అతడు ప్రార్థించెను మరియు అతడు తన కొరకు చేసుకొను దానికన్నా ఎక్కువ వారిని జాగ్రత్తగా చూచుకొనుచున్నట్లు (32:11-13). (3) దేవుని యొక్క రెండవ స్పందనను 14వ వచనములో కనుగొందుము: "యెహోవా . . . కీడును గూర్చి సంతాపపడెను" (KJV). ఈ పరిభాషకు అర్థమేమిటి? దేవుడు తన మనసును మార్చుకొనెను. వారు చేసిన తప్పును గూర్చి ఆయన తన మనసు మార్చుకోలేదు, లేదా వారిని ఎప్పటికి శిక్షించకూడదని ఆయన నిర్ణయం తీసుకోలేదు. బదులు, అలా చేయుట ఆయన హక్కు అయినప్పటికీ, ఆయన మనసు మార్చుకుని వారిని మొత్తముగా త్రోసిపేయలేదు. (4) "సాక్ష్యముల యొక్క రెండు పలకలను" పగులగొట్టుట అనునది మోషే యొక్క రెండవ స్పందన. అతడు కోపపడెను. ఆయన దూడను కాల్చివేసి, దాని బూడిదను నీళ్లల్లో కలిపి, మరియు ప్రజలచేత త్రాగించెను (32:15-20). (5) దూడను చేయుట అను నిందను ప్రజలపై మోపుట మరియు దానంతట అదే రూపింపబడినదని కొంత అద్భుతమైన కార్యముపై మోపుట అనునది అహరోను యొక్క స్పందన (32:21-24). (6) మోషే వైపు వచ్చుట మరియు తిరుగుబాటు చేసిన నాయకులను చంపుకుంటూ, పాళెము చుట్టూ వెళ్లుట అనునది లేవీయుల యొక్క స్పందన (32:26-28). (7) లేవీయులను దీవించుట, ఇశ్రాయేలీయుల యొక్క పాపమును ఒప్పుకొనుట, మరియు ప్రజలను క్షమించమని యెహోవాను అడుగుట అనునది మోషే యొక్క మూడవ స్పందన (32:29-32). (8) దోషులైన వారిని మాత్రమే ఆయన శిక్షింతును అని ప్రకటించుట అనునది దేవుని యొక్క మూడవ స్పందన. తరువాత, ఆయన ప్రజలపై ఒక తెగులును పంపించాడు (32:33-35).

ఈ ఉపాఖ్యానం మనకు ఏమి బోధిస్తుంది? (1) పాపము - లేదా నిబంధన ఉల్లంఘనము అనునది చిన్న విషయము కాదు! పాపముకు సాధారణముగా చివరి వరకు ఉండే ప్రభావాలు కలవు. ఇశ్రాయేలు యొక్క చరిత్రలో తరువాత, యెరోబాము యొక్క దూడలు ఉత్తర రాజ్య నాశనమునకు దారి తీశాయి. (2) పాపము మనలను మాత్రమే కాదు, ఇతరులను కూడా బాధిస్తుంది. ఒకరిపై ప్రతికూలముగా ప్రభావము చూపని రహస్య పాపము ఏముంది? (3) పాపము అనునది దేవుని చేత గమనించబడి

మరియు శిక్షించబడుతుంది (32:33). మన సొంత పాపములకు దేవుడు మనలను బాధ్యులనుగా చేయును కానీ, ఇతరుల పాపముల కొరకు కాదు; మరియు మన పాపముల కొరకు ఇతరులను దోషిగా ఆయన పట్టుకోడు. (4) పాపమునకు తీవ్రమైన ఫలితములు కలవు - మరణము కూడా.

*వారి పాపము యొక్క ఫలితము ఏమిటి?* దేవునితో ఇశ్రాయేలీయులకు ముందున్న సంబంధమును తిరిగి స్థాపించుటను గూర్చి తరువాత ఉన్న రెండు అధ్యాయాలు నొక్కి చెప్పుచున్నాయి. మనం వాగ్దాన భూమి యొక్క పునఃప్రారంభం (33:1), దేవుని సన్నిధి అను వాగ్దానము యొక్క పునఃప్రారంభం (33:14-16), మరియు నిబంధన పునఃప్రారంభమును (34:1, 6; 34:7, 9, 10 చూడండి) గూర్చి మనం చదువుతాము. ఇశ్రాయేలు పడిపోయినను, దేవుడు ఇశ్రాయేలును త్రోసివేయలేదు. ఆయన ప్రజలను ఆయన వెనుకకు పిలచెను. అది పాపులకు శుభవార్త. మనము పడిపోవుట గూర్చి మాట్లాడుతున్నాము, కానీ మనం అలా చేయుటకు ఇష్టపడితే మళ్లీ మనం తిరిగి రాలేనంత దూరంగా మనము ఎప్పుడూ పడిపోము (1 యోహాను 1:9).

నేటి కొరకు సందేశము ఇది: ఇతర దేవతలు ఎప్పుడూ మనలను శోధించును. ఇతర దేవతలను సేవించమని లోకము మనలను ఆహ్వానిస్తుంది, ఆకర్షిస్తుంది, బతిమాలుతుంది, అడుక్కుంటుంది, మరియు అభ్యర్థిస్తుంది. అయితే, యెహోవాతో ఉన్న మన నిబంధనను మీరితే, మనం శిక్షను ఆశించగలము మరియు ఆశించవలెను. పాపము కొరకు చెల్లించుటకు ఎప్పుడు ఖరీదు కలదు, కానీ ఎప్పుడూ వెనుకకు తిరిగే మార్గము ఉంటుంది. దేవుడు తప్పిపోయిన వారిని క్షమించగలడు. అవును, వారు నిబంధనను మీరినప్పుడు ఇశ్రాయేలీయులు పాపము చేసినట్లు మనము పాపము చేసినను కూడా, దేవుడు మనలను క్షమించగలడు మరియు క్షమించును.

## మన సంపదకు మూడు ఉపయోగాలు (32:2-4; 33:4-6; 35:22)

నిర్గమకాండములో మూడుసార్లు ప్రజల యొక్క ఆభరణములను గూర్చి పేర్కొనబడినది. వారి యొక్క చెవులదిద్దులను బంగారు దూడ తాయారు చేయుటకు వారిచ్చిరి; వారి సహనమును చూపుటకు వారి ఆభరణాలను తీసివేసిరి; మరియు గుడారమును నిర్మించుటకు ఇష్టపూర్వకముగా వారి ఆభరణములను ఇచ్చిరి. వారి ఆభరణముల యొక్క ఈ మూడు ఉపయోగాలు మనం మన "బంగారమును" - మన "నిధులను," సాధారణముగా ఉన్న మన వస్తు సొత్తును ఉపయోగించగలిగిన మూడు పద్దతులను సూచిస్తుంది. మొదటిగా, వారు బంగారు దూడను చేయుటకు ఇచ్చినప్పుడు వారు చేసినట్టుగా, మనం మన సొత్తును దుష్టత్వము చేయుటకు ఇవ్వకూడదు (32:2-4). రెండవదిగా, వారు వారి ఆభరణములను ఇంకొక సందర్భములో, వస్త్రములు చింపుకొనినప్పుడు ఇశ్రాయేలీయులు చేసినదాని వలె, మన సహనతను చూపుటకు మనకున్నది మనం ఉపయోగించవచ్చు. మనం ఉదాహరణకు, తప్పుడు లాభాలను ఇచ్చివేయుట ద్వారా, మనం దొంగిలించినది పునరుద్ధరించుట ద్వారా మరియు మొదలైన వాటి ద్వారా, అలా చేయవచ్చు (33:4-

6). మూడవదిగా, గుడారమును నిర్మించుటకు వారు ఇచ్చినప్పుడు వారు చేసినదాని వలె, మన నిధులను దేవుని రాజ్య అభివృద్ధి కొరకు సంతోషముగా ఇవ్వొచ్చును (35:22).

## మోషే, ఒక ఆదర్శప్రాయమైన కాపరి (32:7-35)

ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి విడిపించుటకు మరియు వారిని వాగ్దాన భూమిలోకి తెచ్చుటకు మోషే దేవునిచే ఎన్నుకొనబడెను. కాపరిగా నలభై సంవత్సరములు సేవించుటకు ఆయన కొరకు దైవకృతంగా ఏర్పరచుట ద్వారా దేవుడు మోషేను పని కొరకు సిద్ధపరచెను. బంగారు దూడ సందర్భములో కాపరికి అవసరమైన ప్రాముఖ్యమైన గుణమును మోషే కనుపరచెను: గొర్రెలను గూర్చిన చింత. ఆయన వారిని నాశనం చేసి మోషేను గొప్ప జనముగా చేసెదను అని దేవుడు చెప్పినప్పుడు గొర్రె కొరకు మోషే చాలా వ్యాకులపడి మరియు దేవునికి ప్రార్థించెను (32:7-14). గొర్రెల కొరకు మరియు వారి ఆత్మీయ సంక్షేమము కొరకు మోషే బహుగా వ్యాకులపడుతున్నాడు అందువలన వారి పాపమును మరియు వారిని పాపములోకి నడిపించిన వారు శిక్షింపబడుట మరియు హెచ్చరింపబడుట చూచి అతడు దౌర్జన్యము చేయుచున్నాడు (32:15-29). మోషే యొక్క కోపము మరియు ఆయన ఇచ్చిన శిక్ష అనునవి ప్రజల పట్ల ఉన్న అతని ప్రేమకు రుజువుగా ఉన్నాయి. ఆయన వారి కొరకు ప్రాయశ్చిత్తం చేయునంతగా మరియు వారి స్థానములో నిందను అనుభవించునంతగా కూడా మోషే గొర్రెల కొరకు చింతించుచున్నాడు (32:30-35; రోమా. 9:1-3; 2 కొరింథీ. 5:21 చూడండి). వారి ప్రధానమైన బాధ్యత వారు నడిపించుచున్న గొర్రెను (సంఘము) గూర్చిన చింత అని కాపరులు (పెద్దలు) నేడు మోషే నుండి నేర్చుకోవలెను (యోహాను 10:1-18 చూడండి).

## కఠినమైన ఎంపికలు (32:10)

ప్రజలకు అనగా దేవుని ప్రజలకు (అబ్రాహామువలె) మూలపురుషునిగా ఉండుటకు వచ్చిన అవకాశమును కాదనుకొనుట మోషేకు కష్టమా? అయినప్పటికీ, అతడు చేసెను. ఎందుకు? అతడు నడిపించుచున్న ప్రజల పట్ల అతడు జాగ్రత్త కలిగియుండెను, మరియు దేవుని యొక్క విషయాల పట్ల అతడు జగ్రత్త కలిగియుండెను. ఆయన తీసికున్న పనిలో దేవుడు విజయం పొందాలని అతడు కోరెను. మనకు చేయుటకు కఠినమైన ఎంపికలు ఉన్నప్పుడు, ఇతరులను మరియు దేవునిని గూర్చిన చింత సరైన నిర్ణయం తీసుకొనుటకు మనకు సహాయపడుతుంది.

## దేవుడు తన మనసు మార్చుకునేలా మానవులు చేయగలరా? (32:14)

మోషే యొక్క వాదనలు వినిన తరువాత "యెహోవా ఆయన మనసును మార్చుకొనెను." అర్థము చేసుకొనుటకు ఇది ఒక కష్టమైన విషయముగా ఉండగా, మనము విసుగు చెందకుండా యెహోవాను బతిమాలుకుంటే, ఆయన "ఆయన

మనసును మార్చుకొనవచ్చు" మరియు మన విజ్ఞాపనలను అంగీకరించును అను నిరీక్షణను ఈ వాక్యభాగము మనకు కల్పిస్తుంది (అదే విధంగా ఆయన నిర్గమ. 32లో చేసెను). "దేవుని మనసు మార్చుటకు" మనకున్న ఇంకొక పద్ధతి ఏమనగా, నినెవె ప్రజలు చేసినట్లు, పశ్చాత్తాపపడుట (యోనా 3:10).

## పరిహాసకరమైన సాకులు - అహరోను యొక్క అద్భుతకరమైన దూడ (32:21-24)

దూడను చేసినందుకు మోషే అహరోనును గద్దించినప్పుడు, ఎవరూ ఎప్పుడూ వినని అత్యంత పరిహాసమైన కథను అహరోను చెప్పెను: అతడు అగ్నిలోకి బంగారమును వేయగా దానిలోనుండి దూడ బయటకు వచ్చెను. మన పాపముల కొరకు మనము కూడా సాకులు చెప్పుచున్నామా? మన సాకులలో కొన్ని అహరోను వలె కేవలం పరిహాసంగా ఉన్నాయా? అవి మనకు కారణములుగా ఉండొచ్చు కానీ దేవునికి అవి పరిహాసంగా ఉండును.

## "ఒక గొప్ప పాపము" (32:21, 30, 31)

బంగారు దేవతకు ఇశ్రాయేలీయుల యొక్క ఆరాధనను మోషే "ఒక గొప్ప పాపముగా" మూడుసార్లు పిలిచెను. Warren W. Wiersbe వ్రాసెను,

> ఇది గొప్ప పాపము ఎందుకనగా దానిని ఎవరు చేసిరి: ఇశ్రాయేలు జనాంగం, దేవునిచే ఏర్పరచబడిన ప్రజలు . . . ఇది గొప్పది ఎందుకనగా ఎక్కడ మరియు ఎప్పుడు వారు దానిని చేసిరి: సీనాయి పర్వతము దగ్గర దేవుని యొక్క ధర్మశాస్త్రం ప్రకటించబడుట వారు వినిన తరువాత మరియు దేవుని యొక్క మహిమ ప్రత్యక్షపరచబడుట వారు చూచిన తరువాత . . . ఇది గొప్ప పాపము ఎందుకనగా వారు దేవుని యొక్క దయను మరియు శక్తిని అనుభవించిరి: ఐగుప్తుకు వ్యతిరేకముగా ఉన్న తీర్పులు, ఎర్ర సముద్రము దగ్గర విడిపించబడుట, ఆహారము మరియు పానీయం యొక్క సమృద్ధి, మరియు అగ్ని మరియు మేఘ స్తంభము ద్వారా దేవుని యొక్క కృపా నడిపింపు.[21]

దేవుని ప్రజలు కృప ద్వారా రక్షింపబడి యుండగా, నేటి క్రైస్తవులు "గొప్ప" పాపములు చేయుటకు విరుద్ధంగా తమను కాపాడుకోవాలి.

## "యెహోవా పక్షమున ఉన్నవారెవరు?" (32:26)

విగ్రహారాధన అను పాపము కొరకు దేవుని యొక్క శిక్షను మోషే అమలు చేయుటకు సిద్ధముగా ఉన్నప్పుడు, "యెహోవా పక్షమున నున్నవారెవరు? వారందరు నాయొద్దకు రండి," అని అతడు అడిగెను (32:26). "యెహోవా కొరకు ఉన్న వారందరూ, నా దగ్గరకు రండి!" అని NASBలో ఉంది. లేవీయులు స్పందించిరి, యెహోవా చిత్తమును చేసిరి, మరియు ఫలితముగా దీవించబడిరి. ఇదే ప్రశ్న నేడు మానవాళి ఎదుర్కొంటుంది: "యెహోవా పక్షమున నున్నవారెవరు?" మనము ప్రభువు వైపు

ఉన్నామో లేమో, మనము ఆయన కొరకు ఉంటామో లేదా ఆయనకు వ్యతిరేకముగా ఉంటామో అనునది మనలో ప్రతీ ఒక్కరూ నిర్ణయించుకోవాలి.

---

సూచనలు

[1]Note on Exodus 32:1, Bruce M. Metzger and Roland E. Murphy, eds., *The New Oxford Annotated Bible with the Apocrypha* (New York: Oxford University Press, 1991), 112. [2]John J. Davis, *Moses and the Gods of Egypt: Studies in Exodus*, 2d ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1986), 292-93. [3]R. K. Harrison, "Earring," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:3. [4]See C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 222. [5]See James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* (Abilene, Tex.: ACU Press, 1985), 441. [6]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 214. [7]See the Egyptian statue of a bull representing the god Apis in Alfred J. Hoerth, *Archaeology and the Old Testament* (Grand Rapids, Mich.: Baker Books, 1998), 175. [8]Nahum M. Sarna, *Exploring Exodus: The Origins of Biblical Israel* (New York: Schocken Books, 1996), 218. [9]Ibid., 217. [10]W. H. Gispen, *Exodus*, trans. Ed van der Maas, Bible Student's Commentary (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1982), 293. హెరత్ లో ఎద్దు యొక్క వెనుకభాగమున నిలబడియున్న తుఫాను దేవుడైన హదాద్ ను చిత్రీకరించిన స్తేలే ను చూడండి, 221.

[11]John H. Walton and Victor H. Matthews, *Genesis-Deuteronomy*, The IVP Bible Backgrounds Commentary (Downers Grove, Ill.: InterVarsity Press, 1997), 135. [12]Ronald F. Youngblood, *Exodus*, Everyman's Bible Commentary (Chicago: Moody Bible Institute, 1983), 135. [13]James K. Hoffmeier, "Stiff-necked; stiffen the neck," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 4:619. [14]Coffman, 443-44. [15]Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 479. [16]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 430. [17]Sarna, 219; Cole, 212. [18]Sarna, 219-20. [19]Edward P. Myers, "Interpreting Figurative Language," in *Biblical Interpretation-Principles and Practice*, ed. F. Furman Kearley, Edward P. Myers, and Timothy D. Hadley (Grand Rapids, Mich.: Baker Book House, 1986), 97. [20]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel Abrahams (Jerusalem: Magnes Press, 1997), 424.

[21]Warren W. Wiersbe, *Be Delivered* (Colorado Springs, Colo.: Victor, 1998), 165.